# సూర్య

ఆదివారం 10 డిసెంబర్ 2023 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు




# వరికుంటపాడులో ముమ్మరంగా పర్యటించిన జనసేన నేతలు





## "కొట్టే" ఆధ్వర్యంలో ఓటుహక్కుపై అవగాహన

### 600మందిచే ఓటుకు దరఖాస్తులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** వరికుంటపాడు మండలంలో శనివారం జనసేన నేతలు,కార్యకర్తలు శనివారం ముమ్మరంగా పర్యటించి ఓటుహక్కు విలువగురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరుగా నమోదుకు శనివారం చివరి గడువుకావడంతో ఉదయగిరి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వరికుంటపాడు మండల జనసేన అధ్యక్షుడు పఠాన్ నాయబ్‌రసూల్, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బృందంగా మండలంలో ముమ్మరంగా పర్యటించారు. ఓటు విలువ, తద్వారా ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధిని ఎన్నుకునే అవకాశం తదిత అంశాలగురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అర్హులైన దాదాపు 600మందిని ఓటరుగా నమోదుకు వారి దరఖాస్తులను కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బిఎల్‌వోలకు అందజేశారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు కొట్టే ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన వారంతా ఓటును హక్కుగా భావించి నమోదు చేసుకోవాలని, ఓటు విలువ ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనదని, మంచి నాయకులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు ఆయుధమని, మంచి పాలకులను ఎంచుకునేందుకు ఓటు వజ్రాయుధమని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. 18సంవత్సరాలు వయసు నిండిన యువతీ,యువకులు తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు పొందడం హక్కుగా భావించాలని, ఆ ఓటును వినియోగించడం బాధ్యతగా భావించాలని, ఓటును వినియోగించుకుంటేనే సార్ధకత ఉంటుందని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బిఎల్‌వోలకు ఓటునమోదు దరఖాస్తులను అందజేసిన కొట్టే వెంకటేశ్వర్లు వాటి పరిశీలన, నమోదు పారదర్శకంగా చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జనసైనికులు మాధవ్, కొండయ్య, నితీష్, కార్తీక్, నిఖిల్, వెంకటేష్, జగ్గయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 'అపుస్మా" ఆధ్వర్యంలో నిరంతరాయంగా టాలెంట్ టెస్ట్

### జనవరి10న పాఠశాలస్థాయి టెస్ట్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అన్‌ఎయిడెడ్ స్కూల్ మేనేజిమెంట్ అసోసియేషన్ (అపుస్మా) ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా నిరంతరాయంగా మనోహర్‌రెడ్డి మెమోరియల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్‌ను నిర్వహిస్తున్నామని అపుస్మా జిల్లా అధ్యక్షుడు ఎన్.శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరులోని శ్రీనివాసా ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో ఈ టాలెంట్‌టెస్ట్ నిర్వహణవిషయమై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీధర్ తదితరులు మాట్లాడుతూ గత ఏడేళ్ళుగా ఈటెస్ట్ నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు యత్నిస్తున్నామన్నారు. ఈదఫా జనవరి10వతేదీన టాలెంట్ టెస్ట్‌ను పాఠశాల స్థాయిలో నిర్వహించేలా నిర్ణయించామన్నారు. ఈపరిక్షకు వివిద పాఠశాలల నుండి దాదాపు 450మంది విద్యార్థులు హాజరుకానున్నారని వారు వెల్లడించారు. పాఠశాల, మండల, జిల్లా స్థాయిలో మూడంచెలుగా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించి ప్రతిభ చూపిన వారిని ప్రోత్సాహక బహుమతులతో అభినందిస్తామని వారు తెలిపారు. ఈటెస్ట్ నిర్వహణ విద్యార్థులకెంతో ప్రయోజనకరమని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అపుస్మా జిల్లా కోశాధికారి పి.కృష్ణారావు, ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షుడు జి.ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.హెచ్.వి.రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.రామ్మోహన్‌రెడ్డి, మేధా ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ టి.సి.వి.సుబ్బయ్య, వివిద స్కూల్స్ కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# అవినీతిని అరికట్టేందుకు దర్యాప్తు సంస్థలు పటిష్టంగా పనిచేయాలి.

**కావలి మేజర్ న్యూస్:**దేశంలో నానాటికి పెరిగిపోతూ ,హద్దు మీరుతున్న అవినీతిని అరికట్టేందుకు సిబిఐ, ఎసిబి, మరియు విజిలెన్స్ సంస్థలు పటిష్టంగా సమాజంలో ప్రజలకు సంస్థలపై నమ్మకాన్ని, భరోసాని కల్పించాలని సామాజిక కార్యకర్త ఐ. సాయిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో అవినీతి అనే ఒక వ్యాధి వలనఅభివృద్ధి కుంటుబడి వ్యవస్థలు కూడా నానాటికి దిగజారిపోతున్నాయి. కాబట్టి అవినీతిని అరికట్టేందుకు అన్ని ప్రభుత్వ ప్రైవేటు రంగాలు చొరవ తీసుకొని అవినీతి రహిత సమాజాన్ని నిర్మించుకోవాలని అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సాయి ప్రసాద్ తెలిపారు. హక్కులు మరియు బాధ్యతలు ఎల్లవేళలా గుర్తు చేస్తూ ప్రజలను చైతన్యం పరచే విధంగా ఆయా సంస్థలు పనిచేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమిష్టిగా కలసి పని చేస్తే సాధించగలమని తెలిపారు.



# రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి-పంటా శ్రీనివాస్ రెడ్డి

**సైదాపురం మేజర్ న్యూస్:-** మండలంలోని నిమ్మ రైతులను తుఫాన్ నిలువునా ముంచేసింది.తుఫాన్ ప్రభావంతో వీచిన ఈదురు గాలులకు నిమ్మ చెట్లు వేరులతో సహా కొన్నిచోట్ల పైకి లేచాయి.నిమ్మచెట్ల పూత,పింది మొత్తం రాలిపోయాయి.భయంకరమైన వేగంతో వీచిన ఈదురు గాలులకు చాలా చెట్లు నేలవాలాయి.ఈ సీజన్లో కాసిన పూత నిమ్మ ధరలు అధికంగా ఉండే మార్చి,ఏప్రిల్లోకి దిగుబడికి వస్తాయి. ఈ తుఫాను ప్రభావంతో నిమ్మ పూత,పిందెలు రాలిపోవడంతో నిమ్మ రైతులు కుదేలయ్యారు.ఎన్నో ఏళ్ళు కన్న బిడ్డలా సాకొన్న నిమ్మ చెట్లు తుఫాను ప్రభావం తో నేల మట్టం కావడంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారయ్యింది.రైతులను ప్రభుత్వం వెంటనే అన్ని విధాల ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ పంటా శ్రీనివాస్ రెడ్డి శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలసి నిరసన కార్యక్రమం ను చేపట్టినారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ పంటా శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ మండలం లో అధిక సంఖ్యలో రైతులు నిమ్మ సాగుచేసుకొని జీవనమును సాగిస్తున్నారు.కావున అధికారులు పంట నష్టం ను నమోదు చేసి రైతు లను ఆదుకోవాలని కోరినారు.

## వాకాడులో వరద బాధితులను పరామర్శించిన మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**వాకాడు మేజర్ న్యూస్**దతిరుపతి జిల్లా వాకాడులో శనివారం తుఫాను బాధితులను మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్,తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ లు పరామర్శించారు. వాకాడులో దెబ్బతిన్న పలు వీధుల్లో వారు పర్యటించి బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు.తుఫాను వచ్చి మూడు,నాలుగు రోజులు అవుతున్న ఇంతవరకు బాధితులకు పరిహారం అందలేదన్నారు. అనేక గ్రామాల్లో కరెంటు సౌకర్యం కూడా పునరుద్ధరించలేదన్నారు.రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. బాధితులకు పరిహారం అందజేయడంలో అన్యాయం జరిగితే ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళనకు దిగుతామని సునీల్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం వాకాడు మండలంలోని తీర ప్రాంత గ్రామాలైన పూడిరాయదొరువు గ్రామపంచాయతీ పరిధిలో పర్యటించి వరద బాధితులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో వాకాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ,వాకాడు మండల జడ్పిటిసి సభ్యురాలు బత్తిన ప్రమీల, టిడిపి నాయకులు, తిరుపతి పార్లమెంటు రైతు సభ్యులు ఈశ్వరవాక శివ కోటారెడ్డి, దోసకాయల కృష్ణమూర్తి ,మామిడి గోవిందయ్య, నెల్లూరు సుధాకర్ రెడ్డి ,బత్తిన పోలయ్య ,అన్నమేటి చంద్రయ్య ,పంట్రంగం అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు సహాయం-రెడ్ క్రాస్ చైర్మన్ పర్వత రెడ్డి.



నెల్లూరు నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వారు శనివారము నాడు నెల్లూరు నందు రామమూర్తి నగర్ 45 వ డివిజన్ లోని ఎస్టీ కాలనీ నందు ఇటీవల సంభవించిన తుఫాను వల్ల సర్వం కోల్పోయిన బాధితులకు నిత్యావసర వస్తువులు, టార్పాలిన్ పట్టలు, వంట పాత్రలను నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చే ఈ రోజు ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే నెల్లూరులో మిచాంగు తుఫాను బాధితులకు రెడ్ క్రాస్ మొదటి నుంచి సేవలందిస్తుందని వరదల్లో చిక్కుకున్న నిరాశ్రయులకి మరియు నేలమట్టమైన ఇళ్లకు రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ వారు టార్పాలిన్ పట్టలు, దుప్పట్లు, వంట సామ్రాగ్రీ, మొదలగునవి అందజేశామని తెలిపారు. ఎలాంటి విపత్తు సమయంలో బాదితులకు ఎప్పుడు అండగా రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ ముందుంటుంది అని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి సురేష్ కుమార్, జైన్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, మలి రెడ్డి కోటా రెడ్డి, యడవలి సురేష్, నేతాజీ సుబ్బారెడ్డి, డిజాస్టర్ కన్వీనర్ టి. భాస్కర్ రెడ్డి, మోర్గ కన్వీనర్ సాయిరాం, గాంధీ ఆశ్రమం కో-కన్వీనర్ యన్. రవీంద్ర రెడ్డి, కరీముల్లా, జితేంద్ర, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలపై తప్పుడు కథనాలు తగదు.



**విడవలూరు మేజర్ న్యూస్.** తుఫాను కారణంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలపై కొందరు అసత్య కథనాలు సృష్టిస్తున్నారని మండలంలోని దంపూర్ గ్రామ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ మేరకు శనివారం వారు విలేకరులతో మాట్లాడారు ఇటీవల వచ్చిన తుఫాను కారణంగా గిరిజన కాలనీలో ఉన్న దాదాపు 70 మందిని స్థానిక సచివాలయంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. అక్కడ దాదాపు మూడు రోజులు పాటు సర్పంచ్ సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రెండు పూట్ల భోజనము ఒక పూట టిఫిన్ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు దీనిపై కొన్ని పచ్చ పత్రికలు అసత్య కథనాలను రాస్తున్నారని ఆవేదన చెందారు తమ పునరావాస కేంద్రాల్లో ఉండి మూడు రోజుల అనంతరం ఇళ్లకు చేరేమని అయితే గ్రామంలో అసలు పునరావసకేంద్రమే ఏర్పాటు చేయలేదని ఆ పత్రికలో రాయటం సిగ్గుచేటు అన్నారు ఇలాంటి పిచ్చి రాతలు రాయటం వల్ల బాధితులకు ప్రభుత్వం అందించే పరిహారం అందదని ఆవేదన చెందారు ఇప్పటికైనా నిజ నిజాలు తెలుసుకొని కథనాలు రాస్తే మంచిదని హితవు పలికారు

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం.



**విడవలూరు మేజర్ న్యూస్.** తుఫాన్ కారణంగా నష్టపోయిన వివిధ పంటల రైతులను ఆక్వారైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని బిజెపి కేంద్ర కార్యదర్శి సత్యకుమార్ ఆరోపించారు మండలంలోని ఊటుకూరులో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను వల్ల నష్టపోయిన రైతుల వివరాలను సేకరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు కేవలం అతి తక్కువ మంది రైతులు నష్టపోయారని తప్పుడు లెక్కలు చూపి రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు అలాగే ఆక్వా రైతులు విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు దీంతోపాటు విడవలూరు మండలంలో పెన్నా నది పొర్లు కట్ట నిర్మాణనికి వేసిన టెండర్లోహొదక్షిణం వైపు పూర్తి అయినప్పుడు ఉత్తరం వైపు ఎందుకు కాలేదు ముదివర్తి వరకు పోసిన పొర్లు కట్ట ఊటుకూరు వరకు ఎందుకు పోయ్యారు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కనపర్తి నాగేంద్ర జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి స్టేట్ సెక్రటరీ రాజేశ్వరి ఆంజనియ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురెంద్ర రెడ్డి భారత్ కుమార్ మారం విజయలక్ష్మి , ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి బర్రె శ్రీనివాసులు , ఎస్ టి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు జోనల్ ఇంచార్జి యశ్వంత్ సింగ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రాజేష్ కోవూరు కో కన్వీనర్ రాఘవేంద్ర మండల జనరల్ సెక్రటరీ అద్దంకి కార్తీక్ పార్టీ నాయుకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# దక్షిణకాలువ ద్వారా నీటిని విడుదల చేయించండి





### : ఎమ్మెల్యేను కోరిన చేజర్ల ఎంపీపీ

**చేజర్ల, మేజర్ న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గం చేజర్ల మండల రైతాంగం కోసం సోమశిల జలాశయం నుంచి దక్షిణకాలువ ద్వారా నీటిని విడుదల చేయించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి చేజర్ల మండల రైతాంగం, నాయకులతో కలసి విన్నవించారు. నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. చేజర్ల మండల వ్యాప్తంగా రైతులు నారుమడులు వేసుకునేందుకు సిద్దంగా ఉన్నారని, వర్షాలకు కొందరు రైతులు నారుమడులు వేసుకుంటున్నారని, ఈ సమయంలో దక్షిణకాలువ ద్వారా నీటిని విడుదల చేయిస్తే రైతులకు సౌలభ్యంగా ఉంటుందని ఎమ్మెల్యేకు వివరించారు

# దివ్యాంగుల పట్ల వివక్ష తగదు.



**విడవలూరు మేజర్ న్యూస్.** దివ్యాంగుల పట్ల వివక్షత చూపటం మంచిది కాదని వైయస్సార్సీపి మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి అన్నారు మండల కేంద్రమైన విడవలూరు లోని భవిత కేంద్రంలో శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు సాధారణ వ్యక్తులతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి సదరన్ సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందన్నారు అలాగే వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు ఉద్యోగాలను కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలు పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో భవిత కేంద్ర నిర్వాకులు పద్మావతి అహ్మద్ భాష పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# మహాలక్ష్మమ్మ మండపం ప్రారంభం...

### మహాలక్షమ్మ కు ప్రత్యేక పూజలు..

### మాజీ ఎంపీ లగడపాటి తల్లి రామ లక్ష్మమ్మ..

### ఉభయకర్త. బాణా శ్రీనివాసులు రెడ్డి..

**.సంగం.మేజర్ న్యూస్.** సంగం మండలం అమరప నాయుడు కండ్రిక గ్రామంలోని మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ తల్లి లగడపాటి రామ లక్ష్మమ్మ, ఉయకర్త బాణా శ్రీనివాసులు రెడ్డి నూతనంగా నిర్మించిన మండపాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముందుగా స్థానిక లాంకో ఫౌండేషన్ వృద్ధాశ్రమం నుండి పూజా సామగ్రి తో మహాలక్ష్మమ్మ చెట్టు వద్దకు వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. అనంతరం నూతన మండపాన్ని ప్రారంభించారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామానికి చెందిన ఉన్నత స్థాయిలో ఉన్న వారు గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. బాణ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మా గ్రామమైన కండ్రిక లో బాగా ఉన్నత చదువులు చదివి బయట దేశాలలో స్థిరపడి ఉన్నారని, అలాంటి వాళ్లు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. లాంకో ఫౌండేషన్ వృద్ధాశ్రమం నందు వృద్ధులు చేరడానికి మంచి



సదుపాయాలు ఉన్నాయని,ఆయన తెలిపారు. అలాగే ముంబై రోడ్డు నుంచి మహాలక్ష్మి దేవాలయం వరకు సిమెంట్ రోడ్డు గాని తారు రోడ్డు గాని వేసే విధంగా దాతలు ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కండ్రిక గ్రామములో నివాసముంటున్న, గ్రామస్తులు మరియు ఇతర దేశాల్లో స్థిరపడిన కుటుంబాలు మహాలక్షమ్మ చల్లగా చూసి దీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పబ్లిసిటీ రంగయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాలేపాటి.

**కావలి మేజన్ న్యూస్ :** కావలి తుఫాన్ నగర్ 18 వ వార్డులో నివాసం ఉంటున్న పబ్లిశెట్టి రంగయ్య భార్య పబ్లిశెట్టి సుశీలమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శనివారం వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులు పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జిల్లా రైతు విభాగ ఉపాధ్యక్షులు బొట్టగంట శ్రీహరి నాయుడు అధ్యక్షులు పోలిశెట్టి మాలకొండయ్య తదితరులు ఉన్నారు.



## తంబిరెడ్డి బలరామిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కిలివేటి .



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత తంబిరెడ్డి బలరామిరెడ్డిని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. తంబిరెడ్డి బలరామి రెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఉంటూ చికిత్స చేయించుకుని తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నాయుడుపేట పట్టణంలోని బలరామిరెడ్డి నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. బలరామిరెడ్డి పూర్తి ఆరోగ్యంగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరారు. ఆయన వెంట నాయుడుపేట మండలం వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,సురేష్ రెడ్డి, తంబిరెడ్డి హరిబాబు రెడ్డి,తంబిరెడ్డి విజయ్ రెడ్డి, నాయుడుపేట పట్టణ సిఐ నరసింహారావు తదితరులు ఉన్నారు.

## కరీం భాయ్ చెంచయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరీంబాయి చెంచయ్యను సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. కరీంబాయి చెంచయ్య కాలుకు గాయమై గత కొద్దిరోజులుగా చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నాయుడుపేట పట్టణంలోని చెంచయ్య నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. చెంచయ్య పూర్తి ఆరోగ్యంగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరారు. ఆయన వెంట నాయుడుపేట మండలం వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి, కిరణ్ కుమార్, నాయుడుపేట పట్టణ సిఐ నరసింహారావు తదితరులు ఉన్నారు.

## అరవ భూమి కౌస్యలమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య లేజర్ న్యూస్** నాయుడుపేటకు చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి సోదరి కౌస్యలమ్మ శనివారం ఆకస్మిక మరణం చెందారు. ఇది తెలిసిన వెంటనే సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య వాళ్ల స్వగృహానికి చేరుకుని ఆమెకు ఘన నివాళులు అర్పించారు. తమ్మి రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి ని అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కలిగించారు. కౌస్యలమ్మ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు అభిమానులు భారీగా పాల్గొని నివాళులు అర్పించారు

# ఆడుదాం ఆంధ్ర క్రీడా పరికరాలు పంపిణీ.







### సరైన ప్రోత్సాహం లేని పిల్లలకు ఆడుదాం ఆంధ్ర ఒక వరం లాంటిది

### పిల్లలకి చదువు తోనే కాదు.. ఆటల తో కూడా భవిష్యత్తు ఉంటుంది

### జగనన్న ప్రవేశపెట్టిన మరో ఆణిముత్యం ఆడుదాం ఆంధ్రలి

### వయసుతో పనిలేదు... ఆటల పట్ల ఆసక్తి ఉంటే చాలు

### మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రీడా నైపుణ్యం ఉన్న అవకాశం లేక చాలామంది పిల్లలు క్రీడారంగంలో వెనకబడి పోతున్నారని తలంపుతో మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయాలనే సదుద్దేశంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించిన క్రీడా పరి కరాలను శనివారం నాయుడుపేటలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకి చదువు తోనే కాదు ఆటలతో కూడా భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జగనన్న ప్రవేశపెట్టిన మరో ఆణిముత్యం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమమని ఆమె తెలిపారు. వయసుతో పనిలేకుండా ఆటల పట్ల ఆసక్తి ఉంటే చాలు 15 సంవత్సరాలపిల్లల నుండి 60 సంవత్సరాల వయస్సు వారు ఎవరైనా సరే, మీ ఆసక్తికి ప్రభుత్వ ప్రోత్సాహం లభిస్తుందని కటకం దీపిక పేర్కొన్నారు.సరైన ప్రోత్సాహం లేని పిల్లలకు ఆడుదాం ఆంధ్ర ఒక వరం లాంటిది అని ఆమె పేర్కొన్నారు. నాయుడుపేట కమిషనర్ వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆసక్తి కలిగిన యువత మీకు దగ్గరలో ఉన్న సచివాలయంలో మీ పేరును రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా కోరారు. ఆటలు నిరుపయోగమని పక్కన పెట్టకుండా, మీ పిల్లల భవిష్యత్తుకు అభివృద్ధికి ఆటలు కూడా తోడ్పడుతాయని యువత గ్రహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట పరిధిలో ఉన్న 13 సచివాలయాలకు నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక ఆట వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్,కౌన్సిలర్లు దారా రవి, పాలేటి నాగార్జున, పాపా రెడ్డి చంద్రారెడ్డి,నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, మున్సిపల్ అధికారులు. సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

### - గిరిజన సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు: పాలకీర్తి రవి



**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్** నెల్లూరు ఐటీడీఏ పిఓ పై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు గిరిజన సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి రవి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిపరుడైన గిరిజన నేతకు సోమిరెడ్డి సపోర్టుగా నిలిచి సమీకృత గిరిజన యానాది అభివృద్ధి సంస్థ అధికారిపై తన ఫోన్ కాల్ తో బెదిరించి సభ్య సమాజంలో ఓ మహిళను మాట్లాడకూడని మాటలు మాట్లాడినందుకుగాను అతనిపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దళిత గిరిజన సంఘాలన్నీ ఏకమై రోడ్లపై ధర్నాలు, నిరసనలు తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కేసి పెంచలయ్యని అమాయక యానాదులను మోసం చేస్తూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతూ ఆ కేసుల మీద వచ్చినటువంటి డబ్బులు తానే తీసుకుంటూ అన్యాయం చేసేవాడని ఈ విధంగా ఎన్నెన్నో అక్రమాలు బయటపడతాయని వీటన్నింటిపై విచారణ జరిపి శిక్షించాలన్నారు. పై కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గం యానాదులు గోపాల్, పోలయ్య, వెంకయ్య, చెంచయ్య, విజయనిర్మల, రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిప్రోలు లో తాగునీటి కష్టాలు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నాయుడుపేట మండలం గొట్టిప్రోలు గ్రామంలో గత వారం రోజులుగా అక్కడి ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో గొట్టిప్రోలు పంచాయతీలో అనేక చోట్ల కరెంటు స్తంభాలు పడిపోవడంతో పాటు విద్యుత్ వైర్లు తెగిపోవడం కారణంగా తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సరఫరా కోసం ఏర్పాటుచేసిన మోటార్ల సైతం నీటిలో మునిగిపోయి ఉన్నాయి. దీనితో తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. తుఫాను ముందు సమయంలో కూడా గ్రామంలో కొన్ని ప్రాంతాలలో ప్రజలు చావు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని, ప్రస్తుతం గ్రామం మొత్తం తాగునీటికి కటకటలాడిపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. వీలైనంత త్వరగా మోటర్లు మరమ్మత్తులు చేయించి తాగునీరు అందిస్తామని సర్పంచ్ పరసా వెంకటరమణయ్య తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులతో తమ గ్రామంలో వెంటనే మరమ్మతులు చేపట్టి గ్రామంలో విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.

## హాస్టల్ విద్యార్థినీ,విద్యార్థులకు వైద్యపరిక్షలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ఎస్స బాలుర, ఎస్సి బాలికల హాస్టల్స్‌లో శనివారం స్థానిక అర్బన్ పిహెచ్‌పి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా వైద్యపరిక్షలు నిర్వహించారు. తొలుత ఆమె హాస్టల్స్‌లో పారిశుధ్య పరిస్థితి, మౌళికవసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థినీ,విద్యార్థులకు వైద్యపరిక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ అస్మా సూచించారు. ఆరోగ్యవిద్యలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. డెంగీ,మలేరియా,చికెన్‌గున్యా,టైఫాయిడ్ జ్వరాల లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. తుఫాన్‌కారణంగా కిటికీల మెష్‌లు దెబ్బతిని ఉంటే కొత్తవాటిని ఏర్పాటుచేసుకోవాలని ఆమె హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్‌యివో సిద్ధం సుధాకర్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్‌లో 2332కేసులు పరిష్కారం

### -18.09లక్షల నగదు వసూలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని కోర్డు ప్రాంగణంలో శనివారం సీనియర్ సివిల్‌జడ్జి బి.రాజేష్ అధ్యక్షతన జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. లోక్‌అదాలత్ లక్షణాలు, క్లయింట్లకు కలిగెడి ప్రయోజనాలను గురించి ఆయన వివరించారు. రాజీమార్గంలో లోక్‌అదాలత్‌లో కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవడం ద్వారా వ్యయ,ప్రయాసల బెడద తప్పించుకోవగలరని, ఇక్కడ రాజీగా పరిష్కరించబడే కేసులకు అప్పీల్ అవకాశం కూడా ఉండబోదని న్యాయమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వివిదరకాల 2332కేసులు పరిష్కారం కాగా అపరాథం, ఒన్‌టైమ్‌సెటిల్‌మెంట్ తదితరాలుగా 18లక్షలా9వేలా965రూపాయలు వసూలయ్యాయి. ఈకార్యక్రమంలో న్యాయవాది శిరాజుద్దీన్, కోర్టు ఉద్యోగిని పద్మావతి, కోర్టు పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, క్లయింట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ భారతీరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని 7వవార్డులో శనివారం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతీరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఆవార్డు మున్సిపల్ కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్‌బేగమ్-పట్టణ వైసిపినేత సయ్యద్ జమీర్‌బాషా దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతీరెడ్డి జన్మదినోత్సవ కేక్‌ను నౌషాద్‌బేగమ్, జమీర్‌బాషాలు కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. భారతీరెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, తన భర్త జగన్మోహన్‌రెడ్డికి సంపూర్ణసహకారమందిస్తూ ప్రజలకు మరిన్ని సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ జమీర్‌బాషాతోపాటు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పోస్టులభర్తీకి నోటిఫికేషన్ జారి

## ఆత్మకూరులో ఒక కార్యకర్త, 8హెల్పర్ పోస్టులు

### సిడిపివో పి.సునీలత



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకుల ఖాళీపోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేశామని స్థానిక ఐసిడిఎస్ సిడిపివో(ఎఫ్ఏసి) పి.సునీలత పేర్కొన్నారు. ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టుడైరెక్టర్ బి.హేనాసుజన ఆదేశాలమేరకు ప్రాజెక్టు స్థాయిలో తాము నోటిఫికేషన్ విడుదల చేశామని ఆమె పేర్కొన్నారు.ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల9వతేదీనుండి 19వతేదీ సాయంత్రంలోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. అర్హులైన వారు తమ పంచాయతీ, వార్డు, గ్రామ పరిధిలోని సచివాలయంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సునీలత పేర్కొన్నారు. అభ్యర్థులు 10వతరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 01.07.203నాటికి 21సంవత్సరాలు నిండి 35సంవత్సరాలకు నిండని వయసు కలిగిన వారై ఉండాలని, స్థానిక వివాహిత మహిళగా ఉండాలని, అవివాహితులు అనరుఎమలని సిడిపివో పేర్కొన్నారు. ఈ పోస్టుల ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రిజర్వేషన్ నిర్ణయం ఉంటుందని, ఆప్రకారమే సంబంధిత కులాల వారు అర్హలన్నారు. ఎస్సి, ఎస్టీ హ్యాబిటేషన్‌లోని పోస్టులకు ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులుమాత్రమే అర్హులని ఆమె వెల్లడించారు. ఎస్సీ,ఎస్టీ హ్యాబిటేషన్ పరిధిలో పోస్టులకు 10వతరగతి ఉత్తీర్ణులైన వారు లేనియెడల తదుపరి తరగతులవారిని అర్హులుగా భావిస్తామన్నారు. 21-35సంవత్సరాల మధ్య వయసుగలవారు లేకుండా 18సంవత్సరాలు నిండినవారిని పరిగణనలోకి తీసుకుంటామని, 35సంవత్సరాలు దాటినవారు మాత్రం అర్హులకాదని సునీలత పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రాజెక్టుపరిధిలలోని ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లి మెయిన్‌అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త పోస్టు ఖాళీగా ఉండగా జనరల్ క్యాటగిరిగా నిర్ణయించారని, 8 హెల్పర్ పోస్టులు ఖాళీ కాగా తమ ప్రాజెక్టు పరిధిలోని చేజర్లమండలం చేజర్లకండ్రికలో జనరల్‌గా, సంగం మండలం వీర్లగుడిపాడు కేంద్రంలో పోస్టును జనరల్‌గా, చేజర్లమండలం నెర్నూరులో పోస్టును జనరల్‌గా, ఆత్మకూరు మండలం కరటంపాడు మెయిన్‌అంగన్‌వాడీ కేంద్రంలో పోస్టును బిసి-ఇలకు, ఇదే మండలంలోని నువ్వురుపాడు ఎస్సి కాలనీలో పోస్టును ఎస్సిలకు, సంగం మండలం జంగాలదొరువులో పోస్టును జనరల్‌గా, చేజర్ల మండలం చేజర్ల1 కేంద్రంలోని పోస్టును ఎస్సిలకు, సంగం మండలం జెండాదిబ్బ ఎస్టీకాలనీలో పోస్టును ఎస్టిలకు కేటాయించారని సునీలత వెల్లడించారు. ఈనెల19వతేదీలోగా ఆసక్తిగల అర్హులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి అభ్యర్థులకు సమాచారమందించి ఆయా తేదీల్లో ఇంటర్వ్యులు నిర్వహించి ప్రాధాన్యతాక్రమంలో ఎంపికచేస్తారని సిడిపివో సునీలత పేర్కొన్నారు.

# మృతులకుటుంబాలకు "కంచి" ఆర్థికసాయం





## ఐదు కుటుంబాలకు 50వేలు పంపిణీ

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లావైద్యశాలలో తమ శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్యాన్నదాన పధకాన్ని నిరంతరాయంగా జీవితకాలం కొనసాగిస్తామని ప్రకటించి గత 8నెలలుగా సాగిస్తున్న ట్రస్ట్ చైర్మెన్, బృహత్తర నిత్యఅన్నదానప్రధాత కంచి పరమేశ్వరరెడ్డి మరో వినూత్న ఆర్థికచేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొనసాగిస్తుండగా శనివారం నలుగురు మృతుల కుటుంబాలకు, ఒక అనారోగ్యబాధిత మహిళకు 10వేల రూపాయల వంతున 50వేల రూపాయలు ఆర్థికసాయమందించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందించేలా నిర్ణయించానని ప్రకటించిన కంచి అక్టోబర్21వతేదీ నుండే ఈ కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చారు. ఈమేరకు శనివారం ఆత్మకూరులోని 15వవార్డు ప్రాంతంలో ఇటీవల మృతిచెందిన రాగిపోలయ్య కుటుంబాన్ని, 20వవార్డుపరిధిలో మృతిచెందిన కావాటి పాపయ్యకుటుంబాన్ని, 3వవార్డు పరిధిలో మృతిచెందిన మేస్త్రీ సయ్యద్ ఖాదర్‌బాషా కుటుంబాన్ని, 19వవార్డుపరిధిలో మృతిచెందిన తిరుమలశెట్టి సుబ్బమ్మ కుటుంబాన్ని పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 40వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. దాంతోపాటు తీవ్ర అనారోగ్యానికిగురై మంచానికే పరిమితమైన వందూరుగుంట ప్రాంతంలోని నాగులూరు నాగమల్లేశ్వరికి 10వేల రూపాయల ఆర్థిక సాయాన్ని కంచి అందజేశారు. మృతుల కుటుంబాల వారు దాతకు ధన్యవాదాలు తెలుపగా మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కౌన్సిలర్‌లు సూరా భాస్కరరెడ్డి, గంధళ్ళవేణు, షేక్ గౌస్‌బాషా, అంగన్‌వాడీ కార్యకర్త కె.రమణమ్మ, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డిలు మృతులకుటుంబాలకు ఆర్థికంగా చేయూత ఇచ్చిన దాత కంచి సేవానిరతిని కొనియాడి అభినందించి ధన్యవాదాలు తెలిపారు. సామాజికసేవ లక్ష్యంగా, మానవసేవయే మాధవసేవగా భావిస్తూ, సేవలోనే అత్యంత సంతృప్తి లబిస్తుందని, అందుకే తనవంతుగా తమ ట్రస్ట్ ద్వారా తన జన్మభూమి ఆత్మకూరులో సేవలందించాలని సంకల్పించానని, స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించి కొనసాగిస్తున్నానని, దాంతో పాటు మున్సిపల్ పరిధిలో మృతిచెందిన వారి కుటుంబాలకు తమవంతుగా 10వేల రూపాయల ఆర్థికసాయమందించే కార్యక్రమాన్ని ప్రారంభించి అందరి సహకారంతో కొనసాగిస్తున్నానని పేర్కొంటున్న పరమేశ్వరరెడ్డి సేవలను వారు కొనియాడి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. దాత పరమేశ్వరరెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మరిన్ని ప్రజలకు సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిత్యాన్నదాన కార్యక్రమ పర్యవేక్షకులు, కంచి సన్నిహితులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, కె.వి.శేషారెడ్డి, సోమవరపు యానాదిరెడ్డి,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు పశుదాణా పంపిణీని..మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



పొదలకూరు మేజర్ న్యూస్..పాడి రైతులకు పశుదాణా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలం కొత్త కంబాలపల్లి గ్రామంలో శనివారం ఆయన పాడి రైతులకు పశుదాణా పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను సందర్భంగా పశువులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకున్నామన్నారు. తుఫానుకు ముందు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అత్యవసర సమయాల్లో మనుషులను ఏ విధంగా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారో.. అలాగే పశువులను కూడా అవసరమైతే సురక్షిత క్యాంపులకు తరలించాలని పశుసంవర్ధక జెడి కి సూచించామని తెలిపారు. గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు వంటి పశువులను మేపుకుంటూ పాల ఉత్పత్తి ద్వారా జీవన సాగిస్తున్న కుటుంబాలకు సంబంధించి, ఎక్కడా . ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కడైనా ఒకటి అరా ఇబ్బంది పడ్డ పశువులకు వెంటనే వైద్యం అందించామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఎక్కడా .. ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తగు చర్యలు తీసుకున్నారని, అవి సత్ఫలితాలనిచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి, మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితులకు పంపిణీలో నిబద్ధత ఉండాలి



**- అవకతవకలకు పాల్పడితే చర్యలు**

**- ఎంఎల్ఏ**

గూడూరు, మేజర్న్యూస్వరద బాధితులకు పరిహారం పంపిణీలో అనపిబద్ధత ఉండాలని అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎంఎల్ఏ వెలగపల్లి వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. శనివారం ఉదయం వరద బాధితులకు బియ్యం,సరకులు అందజేశారు. తుఫాను కారణంగా నీట మునిగిన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రతి కుటుంబానికి 25కేజీల బియ్యం, కందిపప్పు,నూనె, ఉల్లిపాయలు, ఉల్లగడ్డలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. పట్టణంలోని మూడో సచివాలయం పరిధిలోని సనత్ నగర్ ప్రాంతంలో బాధితులకు ఎంఎల్ఏ, స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ చేతులమీదుగా బియ్యం,సరకులు అందజేశారు. సచివాలయంలో అంత మంది సిబ్బంది ఉంటే అందరూ ఇక్కడకు ఎందుకు రాలేదని దేవసేనమ్మ అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్ద మనసుతో ఆదుకుంటున్నారని ప్రజాప్రతినిధులను దగ్గర పెట్టుకుని పంపిణీ చేయాలని సూచించారు. తాగునీటి పైపులైను కోసం గూడూరుకు 69కోట్ల నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారని ఆయన వివరించారు. స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ నీటమునిగి అవస్థలు పడ్డవారికి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సాయపడుతుంటే అవకతవకలకు పాల్పడడం సిగ్గు చేన్నారు. బాధిత పేదలకు సాయం సక్రమంగా అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొమిడి శ్రీనివాసులు, అజీజ్ ఖాన్, అహ్మద్ బాషా,అల్తాఫ్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదాని కృష్ణపట్నం పోర్టు చే నీటి సరఫరా

గూడూరు, మేజర్న్యూస్ అదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో వరద ప్రభావిత తీరప్రాంతంలోని పలు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగింది. నాలుగు రోజులుగా విద్యుత్ అంతరాయంతో వ్యవస్థలు దెబ్బతిని గ్రామాల్లో నీటి సరఫరా దెబ్బతినడంతో ట్యాంకర్ల ద్వార సరఫరా కొనసాగించారు. మీ చాంగ్ తుఫాన్ కారణంగా విద్యుత్ సరఫరా అంతరాయం తో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనడంతో అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జి జె రావు సూచనల మేరకు వాటర్ డిపార్ట్మెంట్ తమ ట్యాంకర్ల ద్వారా , గుమ్మళ్లదిబ్బ పాతూరు, కొత్తూరు, తమ్మిన పట్నం, వరగలి, లింగవరం, పరిసర ప్రాంతాల్లో నీటిని సరఫరా చేయడం జరిగింది. అదాని కృష్ణపట్నం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగా ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటుందని సీఈవో తోపాటు కార్పొరేట్ అఫైర్స్ హెడ్ గంటా వేణుగోపాల్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ డిపార్ట్మెంట్ మేనేజర్ రేవు శివయ్య, వాటర్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# చల్లా శ్రీనివాసులు యాదవును అభినందించిన బొల్లినేని



వింజమూరు మేజర్ న్యూస్తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకానికి సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని బొమ్మరా చెరువు గ్రామంలో నూరుకు పైగా చేసినందున ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ను అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అందరూ కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి రిజిస్ట్రేషన్ పూర్తి చేసి లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు 2024 ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వాన్ని విజయపథంలో నిలిపేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమన్నారు ఎన్నికలకు ముందుగా నిర్దేశించిన కార్యక్రమాలన్నింటినీ సఫలీకృతం చేసి విజయవంతంగా ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు ఉన్నారు

## ఓటర్ రిజిస్ట్రేషన్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఆర్డిఓ.






కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో శనివారం స్థానిక జనతాపేట లో ఉన్న పీవీఆర్ విశ్వదయ ఇంజనీరింగ్ కాలేజీ నందు ఓటర్ల రిజిస్ట్రేషన్ను సంబంధించిన అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశం నకు కావలి ఆర్డిఓ సీనానాయక్ మరియు కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. కొత్త ఓటర్లకు సంబంధించిన సమాచారాన్ని ఏ విధంగా ఓటరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలో, ఆన్లైన్లో చేసుకున్న ఓటర్ ఏవిధంగా రిజిస్టర్ అయిందో లేదో తెలుసుకొనేందుకు వారికి ఈ విషయంపై పూర్తిగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని అవగాహన చేసుకుని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి ,యువకులు ఓటర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## జండా దిబ్బ లో త్రాగునీరు కలుషితం..

## మఠం కాలనీలో డెంగు మలేరియా...

## మఠం ఏరియాలో మెడికల్ క్యాంపు నిర్వహించండి..



సంగం.మేజర్ న్యూస్. సంఘం మండలం జెండా దిబ్బ గ్రామంలో తుఫాన్ కారణంగా త్రాగునీరు కలుషితం అయిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అక్కడ ప్రజలు ఆరోపించారు. జెండా దెబ్బ జండా దిబ్బ మఠం కాలనీ నందు కలుషితమైన నీరు త్రాగి ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు.కొంతమంది అయితే కలుషితమైననీరు త్రాగి ఆసుపత్రిలో చేరుతున్నారు. అంటు రోగాలు ప్రబలుతున్నాయి.దోమలు ఎక్కువ కావడంతో మలేరియా డెంగు వ్యాధిన బారిన పడకుండా అధికారులు స్పందించి గ్రామం నందు బ్లీచింగ్ క్లోరేషన్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. కలుషితమైన నీరు త్రాగి వాంతులు విరేచనాలతో ఇబ్బందులు పడుతున్నట్లు మఠం కాలనీవాసులుతెలిపారు.ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి,అక్కడ మెడికల్ క్యాంప్ నిర్వహించాలని ప్రజల కోరుతున్నారు.

## గృహప్రవేశానికి హాజరైన మాలిపాటి.



కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణం ముసునూరు గ్రామంలో శనివారం కోడెల కృష్ణ గృహప్రవేశ కార్యక్రమానికి కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. వీరితో పాటు జిల్లా రైతు విభాగ ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సింగమనేని, హరిబాబు, సోమయ్య, రమణ స్వర్ణ మహేష్ తదితరులు ఉన్నారు.

# తుఫాన్ బియ్యం. సచివాలయ సిబ్బందికి కాసుల వర్షం.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్** . గత వారం రోజులుగా కురిసిన తుఫాను ప్రభావిత ప్రాంతాలలో కేంద్రం మరియు. రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో. నిత్యవసరుకులైన బియ్యం . చక్కెర ..కందిపప్పు. ఎర్రగడ్డలు . .పామాయిల్ . పంపిణీ పరిహారం లో చవటపాలెం సచివాలయ సిబ్బంది సునీల్ .రేషన్ డీలర్ ఇమ్రాన్. విఆర్ఓ రాధాకృష్ణ సౌజన్యంతో చేతివాటం ప్రదర్శించారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా గిరిజన హరిజన అరుంధతి నేల క్యాస్ట్ పరిశ్రమ కార్మికులు అధిక సంఖ్యలో జీవనం సాగిస్తున్నప్పటికీ ఇటీవల గూడూరు మున్సిపాలిటీలో విలీనం చేయడం జరిగింది . అయినప్పటికీ కోర్టులో విలీనం సమస్య ఉన్నప్పటికీ గత ఐదు సంవత్సరాలుగా సరైన రోడ్లు త్రాగునీరు నీటి వసతి డ్రైనేజీ తదితర సమస్యలు ఉన్నప్పటికీ చిన్నపాటి వర్షం వచ్చిన వరద నీరు తాకిడి అధికంగా ఉంటుంది. గత రెండు రోజులు క్రితం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నేరుగా మురళీధర్ స్థానిక ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి మరో రెండు రోజులలో వర్ష ప్రభావిత ప్రాంతాలలో ప్రతి కుటుంబానికి నిత్యవసర సరుకులతో పాటు .నగదును కూడా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ .అవి కేవలం ప్రకటనలకే పరిమితమైన .ఈ తుఫాన్ సచివాలయ సిబ్బందికి కాసులు వర్షం కురిపిస్తుందని చెప్పవచ్చు. తుఫాన్ బియ్యాన్ని ఇతర సరుకులను పంపిణీ చేయకుండా బియ్యానికి 10 రూపాయల చొప్పున చెల్లించి .బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగ మురళికి .ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసినప్పటికీ . ఖాతారు చేయకుండా వారితో మాకు పనేంటి మా సంపాదినే మాకు ముఖ్యం అని . తీరుతో సచివాలయ సిబ్బంది వ్యవహరిస్తున్నారు .ఈ విషయంపై ఆర్డిఓ కు ఫిర్యాదు చేసినప్పటికీ వారు స్పందించకపోవడం గమనార్థ..రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పార్టీ అనేక సంక్షేమ పథకాలు పథకాలు తీసుకొచ్చినప్పటికీ. గ్రామ సచివాల వ్యవస్థ వాటిని నిర్వీర్యం చేసి. జగన్ సర్కార్ చెడ్డ పేరు తెచ్చే పనిలో ఉన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఈ ప్రభావం తీవ్రత చూపుతుందని .స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అత్యంత వైభవంగా శ్రీసిటి ఎండీ కుమార్తె పెళ్లి, రిసెప్షన్ వేడుక





### - హాజరైన పలువురు రాజకీయ, పారిశ్రామిక, సినీ ప్రముఖులు

**తడ మేజర్ న్యూస్** :శ్రీసిటి ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి గారి కుమార్తె వివాహం మరియు రిసెప్షన్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

గురువారం రాత్రి చెన్నైలో జరిగిన వివాహ వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సతీమణి దుర్గా స్టాలిన్, మంత్రి రోజా, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమూరి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, టీటీడీ చైర్మన్ కరుణాకరరెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్ లు వైవి సుబ్బారెడ్డి, కనుమూరి బాపిరాజు, శ్వేతా మాజీ చైర్మన్ భూమన్, మాజీ ఎంపీలు చింతామోహన్, కెవిపి రామచంద్రరావు, సిపిఐ నాయకులు నారాయణ, సినీ దర్శకులు రాఘవేంద్రరావు, సినీ నటి మంజు భార్గవి, కేంద్ర మాజీ హోంశాఖ కార్యదర్శి జికె పిళ్ళై, యూఎస్ కు చెందిన పలువురు మిత్రులు, బంధువులు పాల్గొని నూతన వధూవరులు "నిరీష %d% సాగర్ పంకజ్" లను ఆశీర్వదించారు. శుక్రవారం రాత్రి సూళూరుపేటలో నిర్వహించిన రిసెప్షన్ కార్యక్రమానికి మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆదిమూలం (సత్యవేడు), సంజీవయ్య (సూళూరుపేట), మధుసూదనరెడ్డి (శ్రీకాళహస్తి), వరప్రసాద్ (గూడూరు), మేకపాటి విక్రమ్ రెడ్డి (ఆత్మకూరు), కోరుముట్ల శ్రీనివాసులు (కోడూరు), మాజీ ఎంపీలు పనబాక లక్ష్మి, నెలవల సుబ్రమణ్యం, మాజీ మంత్రి పరసారత్నం, మాజీ ఎమ్మెల్యేలు హేమలత, తలారి మనోహర్, పనబాక కృష్ణయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి కందారపు మురళి, ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఎస్వీబీసీ చైర్మన్ డా.సాయికృష్ణ యాచేంద్ర సహా పలువురు రాజకీయ ప్రముఖులు, పరిశ్రమల సీఈఓలు, పలువురు అధికారులు, శ్రీసిటీ, సత్యవేడు, వరదయ్యపాలెం, సూళూరుపేట ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల, శ్రీకాళహస్తి, గుడిమల్లం, సురుటుపల్లి ఆలయాలకు చెందిన పురోహితులు విచ్చేసి వేదమంత్రోచ్చారణలతో వధూవరులకు ఆశీర్వచనాలు అందచేశారు. రవీంద్ర సన్నారెడ్డి దంపతులు తమ కుమార్తె వివాహానికి మరియు రిసెప్షన్ కు హాజరైన ప్రతి ఒక్కరినీ పలకరించి, అతిథి మర్యాదలతో ధన్యవాదాలు తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### రాష్ట్ర రైతు కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి



**కోట మేజర్ న్యూస్** అసాధారణమైన తుఫానుతో రాష్ట్రం లోని రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని వెంటనే ఆదుకోవాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి తెలిపారు. కోటలో శనివారం ఆయన టిడిపి నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలగాటి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్నిచోట్ల పంట చేతికొచ్చే సమయంలో .. మరికొన్ని ప్రాంతాలలో వేసిన వరి నాట్లు ,నారుమడులు మిచాంగ్ తుఫాన్ వల్ల పూర్తిగా దెబ్బ తినడంతో రైతులు, కౌలు రైతులు పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నష్టం జరిగిన ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం అధికారులుతో నష్ట నివారణ చర్యలు చేపట్టి రైతులకు వెంటనే న్యాయం చేయాలని కోరారు. తుఫాన్ వల్ల తీవ్రంగా నష్టపోయిన తిరుపతి ,నెల్లూరు జిల్లాలలో కేవలం 64 వేల మందికి మాత్రమే నిత్యావసర సరుకులు అందించడం జరుగుతుందని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించడంతో మిగిలిన తుఫాన్ బాధితుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. నిత్యావసర సరుకులు కూడా వైకాపా నాయకుల ఇండ్ల దగ్గర పంపిణీ చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన 2500 రూపాయల సహాయంలో కూడా అధికారులు కోత పెడుతున్నారని ఈ సహాయం శిబిరాలలో ఉన్న వారికి మాత్రమే పరిమితం చేయడం అన్యాయం అన్నారు. రెండు దశాబ్దాలలో భారీ వర్షాలు కారణంగా ఎన్నడూ లేనంత తీవ్రంగా ఆక్వా రైతులు నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కోట మండల పార్టీ అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ రెడ్డి ,తిరుపతి జిల్లా టిడిపి కార్యదర్శి తూపిల్లి రాధాకృష్ణారెడ్డి , తిరుపతి జిల్లా తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి,గూడూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కందల బాలకృష్ణ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు పలగాటి జితేందర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఎరటపల్లి వసంత కుమార్ రెడ్డి ,మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి ,టిఎన్టియుసి అధ్యక్షుడు వాటంబేటి చంగల్ రావు , పట్టణ ప్రధాన కార్యదర్శి తల్లం శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు షేక్ కాజా నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్లలో నీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారం- ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి



**గూడూరు, మేజర్న్యూస్** టిడ్కో ఇళ్లలో నీటి సమస్యకు శాస్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని ఎంఎల్ఏ వెలగపల్లి వరప్రసాద్రావు పేర్కొన్నారు. తాగు నీటి సమస్య తెల్సిన వెంటనే మున్సిపాలిటీ కమిషనర్కు ఫోన్ చేసి టిడ్కో ఇళ్లలో నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో కమిషనర్ నీటిని సరఫరా చేసేందుకు సంబందిత అధికారి గోపాల్ సింగ్కి సమాచారం ఇవ్వగా 8వాటర్ ట్యాంక్ లను పంపించి చర్యలు తీసుకున్నారు. శాస్వత పరిష్కకారం కోసం ముఖ్యమంత్రితో చర్చించి నిధులు మంజూరు చేయడంతోపాటు ఎంఎల్ఏ నిధులను కలిపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## అరవపాలెంలో తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ.

### సచివాలయ కన్వీనర్ పెళ్లూరు కరుణాఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేత.



**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం అరవపాలెం పంచాయితీ పరిధిలోని చిన్న దరఖాస్తు,దళిత,గిరిజన కాలనీలకు చెందిన తుఫాను బాధితులకు శనివారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.తహసీల్దార్ విజయలక్ష్మి ఆదేశాల మేరకు వీఆర్వో కోటయ్య ఆధ్వర్యంలో స్థానిక సచివాలయ కన్వీనర్ పెళ్లూరు కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.తుఫాను ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న 30 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం,పామాయిల్,ఉల్లగడ్డ,ఎర్రగడ్డ, కందిపప్పు ఒక్కో కేజీ వంతున బాధితులకు పంపిణీ చేశారు. పేదలకు అండగా జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని కరుణాకర్ రెడ్డి తెలిపారు.బాధిత కుటుంబాలకు 2500 రూపాయల నగదును కూడా వాలంటరీ ద్వారా అందజేయనున్నట్లు తెలిపారు.

## సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ నేతలు దుప్పట్లు పంపిణీ.

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలో అఖిల భారత దేశ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు అయిన సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా నెల్లూరు జిల్లాలో స్థానిక ఇందిరా భవనంలో కేక్ కటింగ్ చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకొని అనంతరం నెల్లూరు జిల్లా వరదలకు ఇబ్బంది పడుతున్న పేదలకి మన వంతు సహాయం పెన్నా నది దగ్గర ఉన్న పేదలకి సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గణేష్ బాబు, సిటీ అధ్యక్షుడు రాజేష్, సీనియర్ నాయకుడు రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి మహేష్ సయ్యద్ నసిమా హుస్సేన్ భాష మాక్టియర్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ సేవలు అభినందనీయం





**- ఘనంగా జన్మదిన వేడుకలు**

**- కాంగ్రెస్ పార్టీ నేత అనిల్ కుమార్ రెడ్డి**

**నెల్లూరు, మేజర్ న్యూస్** ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ దేశానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గం సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం తన కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తన భర్త మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మరణించాక కాంగ్రెస్ పార్టీని తన భుజ స్కందాలపై వేసుకొని సమర్ధవంతంగా పార్టీని నడిపించిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. ఒక మహిళగా ఆత్మవిశ్వాసంతో దేశంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడంలో ఆమె పాత్ర కీలకమైనదని తెలిపారు. నిత్యం ఒడిదుడుకుల ను ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ నిరంతరం శ్రమిస్తున్న సోనియాగాంధీ కృషి హర్షణీయం అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ముందుకు నడవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కూడా సోనియా గాంధీ కృషి ఉందని చెప్పారు. భవిష్యత్తులో ఆంధ్ర ప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోనియా గాంధీకి అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కోటంరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి 'మేకపాటి' జ్ఞాపకార్థం..

**-'అన్న' ఆశయ సాధన సంకల్పం**

**-ఏడాది పూర్తి చేసుకున్న ఏడీఎఫ్**




**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి తన కుటుంబాన్ని ఎంతో ఆదరించి ప్రజాప్రతినిధిగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకొచ్చి ఈ పుట్టిన గడ్డపై మమకారం ఉన్న ప్రతి ఒక్కరిని ఒకతాటిపైకి తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వేదిక ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం కాగా డిసెంబర్ 10తో ఏడీఎఫ్ ఏర్పాటై తొలి సంవత్సరం పూర్తి చేసుకుంటుంది. విక్రమ్ రెడ్డి తన అన్న దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఆశయాల సాధన లక్ష్యంగా, తమ కుటుంబాన్ని ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు సేవ చెయ్యాలన్న సంకల్పంతో అటు ప్రభుత్వ పరంగానే కాకుండా అందరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఆశయంతో ఆత్మకూరు డెవలప్మెంట్ ఫోరమ్ ఏర్పాటు చేశారు.ఏడీఎఫ్ పయనాన్ని ఒక్కసారి గమనిస్తేఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా మేకపాటి విక్రమ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించి ఆ రోజుకి అప్పటికి ముచ్చటగా ఆరునెలలు. అంటే 180 రోజుల్లో మేకపాటి విక్రమ్ రెడ్డి నియోజకవర్గంలో ప్రతి పంచాయతీలో, వార్డులో, మజారా గ్రామాల్లో ముమ్మరంగా పర్యటించారు. నియోజకవర్గంలో చాలా చోట్ల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రైవేట్ భాగస్వామ్యం తోడైతే నియోజకవర్గాన్ని మరింత వేగంగా అభివృద్ధి చేసుకోవచ్చుననే ఆయన మదిలో వచ్చినదే ఈ ఆలోచన. ఈ ఆలోచనతో ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన స్వంత ఊరికి చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్న ప్రతి ఒక్కరిని కలుపుకుని మన ప్రాంతాన్ని ప్రభుత్వ సహకారం ప్రైవేట్ భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేసుకోవచ్చుననే భావన వారందరిలో కలిగించారు. అందరితో స్వయంగా మాట్లాడి 2022 డిసెంబర్ 10వ తేది నియోజకవర్గ అభివృద్ధి కోసం "ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం" ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే పనిలో తమ కుటుంబమే ముందుగా నిలిచి అందరికి ఆదర్శంగా ఉండి ముందుండి నడిపించాలనే ఉద్దేశ్యంతో రూ.10కోట్లతో ఏడీఎఫ్ ద్వారా అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని, ఇది పార్టీలకు అతీతంగా ప్రభుత్వం చేసే అభివృద్ధితో పాటు ప్రైవేట్ భాగస్వామ్యంతో నిరంతరాయంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తుందని ఆ సమావేశంలోనే స్పష్టం చేశారు.ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ప్రారంభించిన నాటి నుంచి నియోజకవర్గంలో అవసరమైన అభివృద్ధి పనుల్లో భాగంగా తన సోదరుడు దివంగత ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి తలపెట్టిన ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మాణాన్ని చేపట్టారు. విద్యాధికుడైన మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో పలు పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంల ఏర్పాటుకూ శ్రీకారం చుట్టారు.మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం పూర్తయి అందరికి అందుబాటులోకి రావడంతో ఏడీఎఫ్ గురించి నియోజకవర్గానికి చెందిన బయట ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి మరింత అవగాహన పెరిగి భాగస్వాములుగా మారేందుకు ముందుకొచ్చారు. అంతటితో ఆగక ఏడీఎఫ్ బెంగళూరు ఛాప్టర్ ను ఆవిష్కరించి ఇక్కడ వారైనా అక్కడి వారిని భాగస్వాములను చేసి ఏడీఎఫ్ ను మరింత విస్తృతం చేశారు.దీంతో పుట్టిన ఊరిపై మమకారం ఉన్న పలువురు సంపన్నులు, వ్యాపారవేత్తలు ఏడీఎఫ్ ద్వారా తమ గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని మేకపాటి విక్రమ్ రెడ్డి వెంట నడిచేందుకు సిద్ధమయ్యారు. ఈ ఒక్క సంవత్సరంలోనే నియోజకవర్గంలో 100కు పైగా పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంల ఏర్పాటుతో పాటు సంగంలో ఐటీఐ కళాశాల నిర్మాణానికి సైతం దాతల సహకారంతో అడుగులు వేశారు.ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లో బస్టాండ్ నిర్మాణాలు చేసేందుకు, ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులను సమకూర్చేందుకు, వ్యవసాయాధారిత నియోజకవర్గం కావడంతో వారికి ఉపయోగకరంగా మార్చేందుకు ఇలా ప్రజలకు ఉపయోగపడే విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై ఏడీఎఫ్ పని చేసే విధంగా విధానాలను రూపొందించి ముందుకు సాగుతున్నారు. ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం గురించి తెలుసుకున్న అనంతపురం జిల్లా శింగనమల శాసనసభ్యురాలు జొన్నలగడ్డ పద్మావతి మంత్రి మేకపాటి గౌతం రెడ్డి గారి మీద ఉన్న అభిమానం, మేకపాటి కుటుంబంపై గౌరవం వెరసి ఆమె కోటి రూపాయలను డిజిటల్ లైబ్రరితో పాటు మరికొన్ని అభివృద్ధి పనులు చేసేందుకు సహకారం అందించారంటే రాష్ట్ర వ్యాప్తంగా ఏడీఎఫ్ ప్రతిష్ట ఏ మేరకు విస్తరించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.ఒక పని ప్రారంభానికి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కృషి, పట్టుదలతో పాటు కార్యాచరణ, ప్రణాళిక ఉంటే అభివృద్ధిని చేసి చూపించవచ్చునని మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మకూరు శాసనసభ్యునిగా ఎన్నికైన కొన్ని నెలలలోనే చేసి చూపిస్తున్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా సాగుతున్న ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం దినదినాభివృద్ధి సాగి నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధించాలి. ఎంతోమంది ప్రజలకు మరింత మేలు జరగాలని విక్రమ్ రెడ్డి ఆకాంక్షిస్తున్నారు. ప్రజలు సంతోషిస్తూ ఎమ్మెల్యే కార్యదక్షతను కొనియాడుతున్నారు.

## వైభవంగా మహారుద్రాభిషేకం

**సింహపురి ధార్మిక సంస్థ ఈశ్వరుడికి**

**మహాలింగార్చన, విశేష పూజలు**

**ఈశ్వరుడినిప్ దర్శించుకున్న మాజీమంత్రి**

**పొంగూరు నారాయణ..**

**విశేషంగా తరలి వచ్చిన భక్తులు.**



**నెల్లూరు మేజర్ న్యూస్:** సింహపురి ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో కార్తీకమాస మహా రుద్రాభిషేకం నెల్లూరు నగరం బాలాజీనగర్‌లోని త్యాగరాజ కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాలు సంస్థ వ్యవస్థాపకులు, మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక మాసం పురస్కరించుకొని,తాత్కాలిక శివలింగానికి, 121 రుద్రసూక్త పారాయణలతో మహా లింగార్చన, మహారుద్రాభిషేకం కన్నుల పండువగా నిర్వహించారు. అదే విధంగా 11 రకాల ద్రవ్యాలతో స్వామి వారికి విశేష అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. శివనామస్మరణలతో కళ్యాణ మండపం మారుమోగిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర నాయకులు ధర్మవరం సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, విజయభాస్కర్ రెడ్డి,విజేత రెడ్డి టీడీపీ నాయకులు శ్రీనివాసులునాయుడు, చౌదరి, సంధ్య తదితరులు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 3500 మంది తరలి వచ్చి,స్వామి వారిని దర్శించి తరించారు. శ్రీశైలం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ప్రసాదాన్ని భక్తులకి పంపిణీ చేశారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడాతు ఇలాంటి మంచి కార్యక్రమాల్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని,సింహపురి ధార్మిక సంస్థ నిర్వాహకుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మీతోపాటు నేను పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రజలందరూ ఆయూర్ ఆరోగ్యాలు,అష్టైశ్వరాలతో జీవించాలని ఈశ్వరుడిని ప్రార్ధించడం జరిగిందన్నారు. భువనేశ్వరి ప్రసాద్ రాజకీయాల్లోనూ నిక్కచ్చిగా ఉంటారని కొనియాడారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రసాద్ ఇంత మంచి దైవ కార్యక్రమం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. నిజాయితీ పరుడు ప్రసాద్ అని కొనియాడారు. రాజకీయాలు నాకు వద్దన్నారు. ప్రజా సేవకుడుగానే ప్రజలకి సేవలు చేసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ధార్మిక సంస్థ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పసుపులేటిని కలిసిన

## రాష్ట్ర మాజీ మహిళా కమిషనర్ సభ్యురాలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శనివారం ఉదయం ప్రముఖ పారిశ్రామికవేత పిఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పసుపులేటి సుధాకర్ ని ఆయన కార్యాలయంలో రాష్ట్ర మహిళ కమిషన్ మాజీ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పశువులేటి సుధాకర్ శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు అనంతరం కావలి నియోజక వర్గం మరియు రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలు అక్రమాల గురించి కొద్దిసేపు చర్చించుకున్నారు.